
# కనిపించని కన్నీరెంతో

మొలకలపల్లి కోటేశ్వరరావు



ఆయన పేరు బుల్లబ్బాయి.

పేరుకి బుల్లబ్బాయి కాని నిజంగా బుల్లబ్బాయి కాదు. వయసు ఏభై ఏళ్ల పైమాటే!

ఊరు – అన్నపూర్ణ కాదు అడుక్కుతినే పూర్ణ అయిన ఈ దిక్కుమాలిన రాష్ట్రంలో ఏదో ఒక ఊరు అనుకోండి.

ఆయన మంచి పనివాడు. పొలంలో వళ్లు వంచి గట్టిగా చాకిరీ చేసేవాడు.

భార్య రాగమ్మ. ఆమే చాకిరీ చేసే మనిషే!

వాళ్లకి రెండు ఎకరాల స్వంత పొలం వుంది. ఇద్దరు కొడుకులు.

''ఇయ్యేడు రెండు ఎకరాలు పొలం మగతా తీసుకుని మిరపతోట వేస్తానే! పోయినేడు మిరప తోటల మీద వూళ్లో జనానికి బాగా డబ్బులు వచ్చినియ్యి!'' అన్నాడు భార్యతో ఒకరోజు.

''మగతాకి ఎందుకయ్యా? మనం పొలంలోనే మిరప వేసుకుంటే పోదూ?'' అంది భార్య రాగమ్మ.

''మన పొలానికి నీళ్లు అందుబాటులో లేవు. మిరపకి రెండు తడులు నీళ్లు పెడితే కానీ మంచి దిగుబళ్లు రావు. బాయి కింద వున్న పొలం తీసుకుంటా!''

''సరే కానియ్యి. తీసుకునేదేదో మంచిపొలమే చూడు. మన పొలంలో పత్తివేసుకుని

కౌలుపొలంలో మిరప వేద్దాం. పోయినేడు పత్తిమీద కూడా బాగా డబ్బులు వచ్చినయ్యి'' అంది రాగమ్మ.

బుల్లబ్బాయి ఎక్కువ కౌలు పెట్టి మంచి పొలం, బాగా నీటి సౌకర్యం వున్న భూమి రెండు ఎకరాలు మగతాకి తీసుకున్నాడు.

బుల్లబ్బాయికి చదువు లేదు. చిన్నప్పట్నించీ పొలంలో పని తప్ప మరో పని తెలియదు. పొలం పని మాత్రం కొట్టిన పిండి. కొండనైనా పిండి చేయగల దిట్ట! ఎంత పనైనా బుల్లబ్బాయిని చూసి వణికి పోవాల్సిందే! అంత గట్టిగా పనిచేస్తాడు.

ఇద్దరు మనుషుల పెట్టు పని చేస్తాడని వూళ్లో జనం అంటారు.

స్వంత పొలంలో ప్రత్తి, కౌలు పొలంలో మిరప వేశాడు.

ఊళ్లో అందరి కంటే ముందు నాటాడు.

''ఎక్కువ మగతా పెట్టి పొలం తీసుకున్నాం. జాగర్తగా చేసుకోవాలి. ఒకరి కంటే మిగులుగానే పంట పండించాలి తప్ప తగ్గకూడదు'' అన్నాడు భార్యతో.

పొలంలో విత్తనం నాటిన తరువాత ఇక పొలాన్నే నివాసంగా మార్చుకున్నాడు.

రేపు అనేమాటే లేదు. పనిలో అందరికంటే ముందు వుండేవాడు.

పత్తిలో కానీ, మిరపలో కానీ, పురుగు కనబడితే చాలు, వెంటనే కొట్టుకి పోయి మందు లీటరు తీసుకొచ్చి మందు ట్యాంకరు భుజానికి ఎత్తుకొనే వాడు.

భార్య మందులోకి నీళ్లు తీసుకొచ్చి పోయడానికి సిద్ధంగా వుండేది.

పొలంలో కలుపుమొక్క కనబడేది కాదు. పుట్టిన మొక్కని పుట్టినట్టే లాగి పారేసే వాళ్లు.

''పసిబిడ్డను ఎట్ట సాకుతామో, పొలంలో పైరుని కూడా అట్టసాకాలే! ముదిమి పైబడినప్పుడు బిడ్డలు మనకి ఎట్ట అక్కరకొత్తారో, పొలంలో పైరు కూడా అంతే! దాన్ని మనం బాగా చూసుకుంటే అదికూడా మనల్ని బాగా చూసుకునిద్ది!'' అనేవాడు భార్యతో.

అందరూ ఎకరానికి ఏడెనిమిది బస్తాల సత్తవ ఎదపెడితే బుల్లబ్బాయి ఎకరానికి పన్నెండు బస్తాల లెక్కన సత్తవ మందు పెట్టాడు.

''నువ్వు ఉత్త కడుపాత్రపోడివి! అన్ని బస్తాల సత్తవలు ఎందుకూ? పోనీ వచ్చే ఏడాదికైనా అక్కరకొచ్చిద్దిలే అనుకోవటానికి అదేమన్నా సొంత పొలమా? కౌలు పొలం. వచ్చే ఏడు ఆ ఆసామి మరొకరికి కౌలుకిస్తాడు. ముందు అంత సత్తవని మొక్క బరించొద్దా?'' అంది భార్య.పెట్టుబడి ఎక్కువ అవుతోందనే అసంతృప్తితో.

''మొక్క అదే బరిచ్చిద్ది. సత్తవలు దిట్టంగానే పెట్టకపోతే కుదరదు. కుండలో కూడు కుండలోనే వుండాలి, బిడ్డ దుడ్డుంగా వుండాలంటే ఎట్టా? పిండికొద్ది రొట్టె! మనం ఎంత ఎక్కువ సత్తవ పెడితే అంత ఎక్కువ దిగుబడి వచ్చిద్ది! అన్నాడు భార్యతో.

పైరుని పండించే విషయంలో, దానికి పెట్టుబడి పెట్టే విషయంలో వెనకా ముందాడలేదు. శ్రమ ఫలించింది. బుల్లబ్బాయి చేసిన చాకిరీ అక్కరకి వచ్చింది.

ప్రత్తీ, మిరపా రెండు పంటలూ విరగపండాయి.

ఊరంతా ఒకటే గోల! అందరూ బుల్లబ్బాయి పంటని గూర్చి చెప్పుకొనేవాళ్లే!

పొలం మీద ఆసక్తి వున్న వూళ్లో జనం ఒక వింతని చూసినట్టే వచ్చి బుల్లబ్బాయి పొలం చూశారు. అందరూ అంత ఆశ్చర్యపడేటంతగా పంట పండించాడు.

''నీకు ఇంత పంట ఎట్ట పండిందోయ్! నీలో ఏదో మహత్తు వుంది. పొలానికి ఏదో మంత్రం పెట్టావు! అన్నారు కొందరు ఆశ్చర్యంగానూ, పొగడ్తగానూ.

బుల్లబ్బాయి ఆనందానికి అంతే లేకుండా పోయింది. ఊళ్లో జనం మెచ్చుకుంటుంటే ఉబ్బిపోయాడు. అయినా పైకి పొంగకుండా, ''నాదేముందన్నా? నలుగురితో పాటే చేసాను కానీ, నేను విరగపడి చేసిందేముంది? దేవుడు చల్లగా చూడబట్టి పండింది కానీ, నేను విరగబడి చేసిందేమీ లేదు!'' అన్నాడు అణకువగా, వినయంగా.

పత్తి మొక్కకి బుట్టెడు పత్తీ. మిరప మొక్కకి తట్టెడు మిరపకాయలూ పండాయి.

ఖర్చులు పోను అందరికీ ఎకరానికి రెండు మూడువేలు మిగిల్తే బుల్లబ్బాయికి మాత్రం ఐదువేలు మిగిలాయి.

మొత్తంమీద ఇరవై ఎకరాలు నికరాదాయం కళ్లజూశాడు.

రెండో ఏడు ఎనిమిది ఎకరాలు కౌలుకి తీసుకున్నాడు.

''ఇయ్యేడు ఎక్కువ పొలం మగతాకి పట్టావు. ఏమైనా తేడా జరిగితే మునిగిపోతామయ్యా! ఎందుకు అంతపొలం?''

చాకిరీ చేసుకొనేవాడికి దండగ ఎందుకు వచ్చిద్దే పిచ్చిముకమా, పిల్లలు కూడా ఎక్కి వస్తన్నారు. ఎంతకాలం ఇట్ట పూరిగుడిసెలో వుందాం? వచ్చే ఏటికైనా డాబా ఏసుకుందాం.

డాబా కట్టుకుని పిల్లలు ఇద్దరికీ ఒక్కసారే పెళ్లిళ్లు చేద్దాం!'' అన్నాడు భార్యతో.

బుల్లబ్బాయి ఇద్దరు కొడుకులూ బేల్దారీ పనులకి పోతుంటారు. చిన్నప్పట్నించీ వాళ్లకి అదే పని. పొలం పని అంటే వాళ్లకి ఇష్టం వుండదు. పైరుని చూడడానికి కూడా ఎప్పుడూ పొలం వైపు వెళ్లే వాళ్లు కాదు.

రెండో ఏడూ విపరీతంగా శ్రమించారా దంపతులు. దాదాపు నలభై వేలు మిగిలాయి. పూరి గుడిసె పడేశారు. ఇద్దరు కొడుకులూ బెయిల్దార్లే నాయె! ఇద్దరూ కూలి మనుషుల్ని పెట్టుకుని పని మొదలు పెట్టారు.

బుల్లబ్బాయి, భార్య వాళ్లకి పనిలో చేదోడు వాదోడుగా నిలిచారు.

బాగా మెరకలేపారు. ముందు పంచ, వెనక ఇల్లు. రెండుగదులతో ఇల్లు కట్టుకున్నారు.

ఉన్నడబ్బు చాలకపోవడంతో ఇంటికోసం 30 వేలు అప్పు చేశాడు.

ఇంటిపని అయిన తరువాత కొడుకులు ఇద్దరికీ ఒకేసారి పెళ్లిళ్లు చేశాడు.

ఆ పెళ్లిళ్లకోసం 20 వేలు అప్పులయ్యాయి.

మళ్లీ పైర్లు వేసే అదును వచ్చింది.

''చేతిలో చిల్లిగవ్వలేదు. ముందు ముక బదులు కడితేనే రైతులు పొలం ఇస్తన్రు!

ఇయ్యేటికి నాలుగు ఎకరాలు తీసుకుని సరి పెట్టుకుందాం'' అని నాలుగు ఎకరాలు కౌలుకి తీసుకున్నాడు.

మూడు రూపాయలు వడ్డీకి అప్పు తీసుకొచ్చి పొలం ఆసాములకి ముందే కౌలు డబ్బు కట్టాడు.

మళ్లీ పంటలు మిరప, పత్తే!

మండలానికి కొత్తగా వ్యవసాయాధికారి వచ్చాడు. ఆయన రైతుల్ని బాగా ప్రోత్సహించే వ్యక్తి. రైతులకి మంచి పనులు చేయాలనే ఆలోచన కలిగిన వాడు. రైతులతో కలిసి మెలసి పొలాలు తిరుగుతూ అవసరమైన సలహాలూ, సూచనలూ ఇవ్వడం ఆయనకి అలవాటు.

రైతాంగంతో కలిసిపోయిన ఆ అధికారిని రైతులు ఆదరాభిమానాలతో చూసేవాళ్లు. ఆ అభిమానానికి ముగ్ధుడైపోతూ, మరింతగా రైతులకి సన్నిహితమయ్యాడు.

బుల్లబ్బాయికి పొలమే లోకం! అదే జీవితం! అదే ధ్యాస! అదే తపన!


పంటే ఆనందం!


అప్పులు వున్నాయనే భావనతోనూ, అలవాటుగానూ ఇరగా మురగా చాకిరీ చేశాడు. వేసిన పంటలు బాగా పండాయి.

వ్యవసాయాధికారి వచ్చి పొలం చూసి ముచ్చటపడిపోయాడు. బుల్లబ్బాయిని ఆనందంగా అభినందించాడు.

''ఇప్పుడే కాదు, ఏటా అంతే! ఆయనకి పొలం తెగ పండుద్ది. పనీ అట్నే చేస్తాడు. పొలానికి బలం అట్నే పెడతాడు. బండ మనిషి! అట్ట పంట పండించే వోడు వూళ్లోనే లేడనుకోండి'' అని ఇరుగుపొరుగు రైతులు వ్యవసాయాధికారికి చెప్పారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ





లో కొత్తగా కట్టిన భవనాలకి మంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటైంది.

ఆ కార్యక్రమంలో మండలానికి ఓ రైతు చొప్పున మార్కెట్ కమిటీ పరిధిలోని ఐదు మండలాల నించి ఐదుగురు ఉత్తమ రైతుల్ని ఎంపిక చేసి వాళ్లకి మంత్రితో సన్మానం చేయించాలని నిర్ణయించుకున్నారు.

ఈ ఆలోచన ఆ వ్యవసాయాధికారిదే! బుల్లబ్బాయి పొలం చూసిన తర్వాత వ్యవసాయాధికారికి కలిగిన ఆలోచన ఫలితం అది.

కార్యక్రమం వినూత్నంగా వుంటుంది. రైతుల మీద ఆధారపడి, పూర్తిగా రైతుల ఉత్పత్తులతోనే బతుకుతున్న కమిటీ అది. రైతుల్ని కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయాలంటే ఇలాంటి పద్ధతులు పాటించాల్సిందే!

వ్యవసాయాధికారి సూచనలతో కమిటీ అధ్యక్షుడు ఒప్పుకుని ఉత్తమ రైతుల్ని ఎంపికచేసే బాధ్యత కూడా ఆయనకే అప్పగించాడు.

మరో ఆలోచనలకి తావు లేకుండా ఈ మండలంలో ఉత్తమరైతుగా బుల్లబ్బాయిని ఎంపిక చేసిన విషయం చెప్పాడు.

''మోటోడ్ని. నాకెందుకండీ సన్మానం? అసలు నేను చేసిందేముందండీ?'' సిగ్గుపడిపోతూ అన్నాడు బుల్లబ్బాయి.

''కాదు. నువ్వు తప్పకుండా కార్యక్రమానికి రావాల్సిందే! మంత్రితో సన్మానం చేయించుకోవాల్సిందే?'' అని ఆ అధికారి నచ్చచెప్పాడు.

అధికార పార్టీ మీద వున్న అభిమానంతో మంత్రి కార్యక్రమానికి వందలకొద్దీ రైతులు హాజరయ్యారు.

బహిరంగ వేదిక మీద ఐదుగురు రైతులకీ మంత్రి శాలువా కప్పి సన్మానించి పొగిడాడు.

''ఉత్తమ రైతులు... ఆదర్శ రైతులు ... రైతులే దేశానికి వెన్నెముకలు! సృష్టి కర్తలు! రైతులు ఇంకా ఎక్కువ శ్రమించి అధికోత్పత్తులు సృష్టించి దేశపేరు ప్రతిష్టల్నీ, సిరిసంపదల్నీ ఇనుమడింప జేయాలి! అంటూ మంత్రి మాట్లాడాడు.

వ్యవసాయాధికారి చెప్పడంతో వేదిక మీద మంత్రి బుల్లెబ్బాయిని ప్రత్యేకంగా అభినందిస్తూ మాట్లాడాడు.

బుల్లెబ్బాయికి ఏనుగెక్కి నంత ఆనందమయింది.

పంట బాగా పండింది. ధరలు కూడా బాగా వున్నాయి. బుల్లెబ్బాయికి బాగాడబ్బులు వచ్చాయి. ఇంటి కట్టుబడి కోసం, పిల్లల పెళ్లిళ్లకోసం చేసిన అప్పులు చాలావరకూ తీరిపోయాయి.

మరుసటి ఏడు ఏకంగా పది ఎకరాలు మంచి పొలం ఎక్కువగా మగతా పెట్టి తీసుకున్నాడు.

''పది ఎకరాలు పొలమంటే ... అమ్మో... పెట్టుబడి చాలా అయిద్ది కదయ్యా! ముందు మగతాదే చాలా కట్టాలి. మనకి చేతిలో డబ్బుల్లేవు. తరువాత ఇబ్బంది పడతామేమో....'' భార్య సందేహ పడింది.

''నిరుడు చేతిలో డబ్బు వుండి పైరు వేశామా? అప్పుల్తో దిగాం. చాలా వరకూ అప్పులు తీర్చుకున్నాం. మనం అప్పు అడిగితే చాలామంది ఇచ్చేవాళ్లున్నారు'' అన్నాడు బుల్లెబ్బాయి ధీమాగా.

ఊళ్లో వున్న ఇద్దరు షావుకార్లనీ, డబ్బుతో మూలుగుతున్న మరో ఇద్దరు ఆసాముల్నీ అడిగితే – కావాల్సినంత డబ్బు అప్పుగా ఇస్తాం తీసుకుపొమ్మని చెప్పారు.

బుల్లెబ్బాయి మనిషి మంచివాడు. నెమ్మదస్తుడు. కల్లాకపటం తెలియవు. కష్టజీవి. బుల్లెబ్బాయికి ఇచ్చిన డబ్బు బాంకులో వేసుకున్నట్టే! బ్యాంకుల్లోనేమో వడ్డీల్లేవు. అందుకే ఎంత అప్పు కావాలంటే అంత ఇస్తామని చెప్పారు.

డబ్బు అప్పుతెచ్చి పొలం మగతా కట్టాడు.

కేజీ పత్తి విత్తనాలు 2 వేల రూపాయలు.

ఎనిమిది కేజీల విత్తనాలు కొనుక్కువచ్చి ఎనిమిది ఎకరాల ప్రత్తి కూలీలతో నాటించాడు. రెండు ఎకరాలు మిరప వేశాడు.

ప్రత్తిమొక్కకీ, మిరపమొక్కకీ మొలిచిన దగ్గర్నించీ మందులతోనే పని. మరో కూలి మనిషిని పెట్టుకుని బుల్లెబ్బాయి రోజూ మందులు వేస్తున్నాడు. పురుగు అదుపు కావడం లేదు.

ఎన్ని మందులు వాడినా పురుగు దారి పురుగుదే, మందుల దారి మందులదే!

బుల్లెబ్బాయితోబాటు ఇతర రైతులూ ఆందోళన పడిపోతున్న సమయంలో కొత్తమందు మార్కెట్

## కిమ్ కోపం

**కి**మ్‌శర్మ ఈమధ్య అందరిపైనా గరంగరంగా వుందట! ఫిదా డైరెక్టర్ కెన్‌ఘోష్‌తో ఆమెకు చెడిందట! దాంతో ఆ సినిమాలో కిమ్ నటించిన చాలా సీన్లు ఎడిటింగ్‌లో కట్. అప్పటినుంచి అందరిపై విరుచుకుపడుతోందని సమాచారం. ఈమధ్య ఒక స్టార్ హోటల్లో టేబుల్ మ్యానర్స్ పాటించకుండా గొడవచేస్తే, చివరికి సారీ చెప్పుకుని బయటపడాల్సి వచ్చిందట. ఇవన్నీ రాసినందుకు పత్రికలపై కూడా నిప్పులు కక్కుతోందట!

లోనికి వచ్చింది. ట్రేసర్!

లీటర్ పన్నెండు వేల నుంచి బ్లాక్‌ధరలో 14, 15 వేలు అమ్ముతున్నారు.

వందలు కాదు, వేలు!

ఒకరైతుకి బాగాపండితే బాగా డబ్బులు వచ్చాయనుకుంటే ఎకరానికి 4 వేలు మిగుల్తా యేమో!

అంతధర అయినా, రైతులు ట్రేసర్ కోసం ఎగబడ్డారు. తప్పదు. పంటని కాపాడుకోవాలి.

బుల్లెబ్బాయి షాపు దగ్గరకెళ్లి ఒకలీటర్ మందు అప్పు ఇమ్మని అడిగాడు.

''అప్పునా? ట్రేసర్ అప్పు ఇవ్వడంలేదు. మేమే డబ్బు కట్టి బ్లాకులో కొనుక్కువచ్చాం. కావాలంటే వేరే మందులు తీసుకుపో? ట్రేసర్ ఎవరికీ అప్పు ఇచ్చే ప్రసక్తే లేదు. డబ్బు తెచ్చుకో'' అన్నాడు షాపు యజమాని.

ఇతర మందులు అయితే అడిగిన వాళ్లకి లేదనకుండా అప్పు ఇస్తారు. వందరూపాయలు అమ్మే మందు 140, 150 ల ధరతో అప్పుగా ఇస్తుంటారు.

రైతుల దగ్గర దాదాపుగా డబ్బులు వుండవు. ఒకవేళ వున్నా మందులు డబ్బు ఇచ్చి కొనరు. అలా అప్పుగా ఇవ్వడం షాపుల వాళ్లే బాగా అలవాటు చేశారు.

అన్ని మందులూ అప్పుగా ఇస్తున్నట్టే ట్రేసర్ కూడా ఇస్తారని భావించిన బుల్లబ్బాయి వెళ్లి అడిగాడు. షాపు యజమాని కాదన్నాడు.

తన పొలానికి రెండు లీటర్ల ట్రేసర్ అయినా కావాలి. 2 లీటర్లంటే పాతికవేలు అటూ ఇటూగా.

అప్పు ఇస్తామని మొదట్లో చెప్పిన వాళ్లదగ్గర అప్పటికే విత్తనాలకీ, ఎరువులకీ, కూలినాలికీ, ఇతర అవసరాలకీ చాలా అప్పు తెచ్చాడు.

పొలంలో పైర్ల పరిస్థితి అగమ్యగోచరంగా వుంది. కాలం తూలిపోయింది. కాపు రాలేదు. పురుగు అలవి కావడం లేదు.

పంట బాగా పండుతుందనే నమ్మకం పోయింది.

పూర్తిగా మునిగి పోకుండా కొంత పంట అయినా రాబట్టుకోవాలంటే ట్రేసర్ వాడకం తప్ప దని అర్థమైపోయింది. పరిస్థితిని చూసి అప్పులు ఇస్తామన్న వాళ్లు వెనుకంజ వేశారు.

ఒక షావుకారు దగ్గరకి వెళ్లి కాళ్లా వేళ్లా పడ్డాడు బుల్లెబ్బాయి.

''నోటికాడికి వచ్చిన పంట. ట్రేసర్ వేసిన వాళ్లపొలంలో పురుగు లేదు. బ్లాకు అంటున్నారు. రేపు ఆ మందు దొరికిద్దో దొరకదో! రెండు లీటర్ల మందు అయితే ఇయ్యేటికి ఎల్లబారిపోయిద్ది. పాతికవేలు చూడుసామీ...!

''ఇప్పటికే చాలా బాకీ అయింది నీది. ఇంక నా దగ్గర మాత్రం రూపాయి దొరకదు. సరే నీ అవసరం కాబట్టీ, అడుగుతున్నావు కాబట్టీ ఒక మార్గం వుంది. మా బామ్మర్దిని అడిగి చూస్తా!''

''ఎట్నో చేసి ఈ ఒక్కసారికీ పుణ్ణెం కట్టుకోసామీ... నీ మీద ఆధారపడింది నా పంట!''

వాడు ఐదు రూపాయలకి తక్కువకి ఇవ్వడు. నీవు బరిస్తానంటే పోయి అడిగి తెచ్చిపెడతా!''

''అట్నే చేయిసామీ. ఇప్పుడు కానీ ఆ మందు వేయకపోతే నిలువునా ఆరిపోతా!''

''సరే సాయంత్రం కనబడు, డబ్బు తెచ్చిస్తా!'' అన్నాడు షావుకారు.

వడ్డీ ఎక్కువ తీసుకోవటానికి బామ్మర్దిపేరు అడ్డం పెట్టాడనీ డబ్బు షావుకారుదనే విషయం బుల్లెబ్బాయికీ తెలుసు. అయినా తనేం చేయగలడు? అవసరం తనది!

ఆ సాయంత్రం వచ్చి, షావుకారికి నోటు రాసిచ్చి డబ్బు తీసుకుపోయి, 12 వేల ధరమీద మందు కొన్నాడు బుల్లెబ్బాయి.

మరుసటి రోజునుంచే పొలానికి మందు వేయడం మొదలెట్టాడు.


ఎన్నో ఆశలతో, ఎన్నో ఆకాంక్షలతో, ఎన్నో కోరికలతో, ఎన్నో కలలతో, నిద్రాహారాలు మాని కష్టపడ్డారు బుల్లెబ్బాయి, ఆయన భార్యా పంట దక్కించుకోవడానికి!

సరైన అదునులో వానల్లేక పైర్లు బెట్టకొచ్చి దెబ్బ తిన్నయ్యి. మజ్జెలో ఒక వరుస మందు వేయడంలో కూడా తాసారం చేశాం. అన్నీ కలిసి పోయేసరికి దిగుబడి కూడా తగ్గిపోయింది. వచ్చే ఏడు చూద్దాం అన్నాడు భార్యతో, తెచ్చిపెట్టుకున్న ధైర్యంతో.

''వచ్చే ఏడు రాజెవడో, రెడ్డి ఎవురో! ఏదిపోయి ఎట్ల వచ్చిద్దో! వచ్చే ఏడు మాత్రం పంట పండిద్దని నమ్మకం ఏమిటి?

''నమ్మక ఏం చేద్దాం? భూమిని నమ్ముకున్నోళ్లం! పెట్టినా కొట్టినా ఆ భూదేవి తల్లే? భూదేవి తల్లిని నమ్మి చెడిపోయినోడు ఎవుడూ లేడు అనేవాడు మా అయ్య ఎప్పుడూ! ఇంతకంటే ఇంక మనం చేయ గలిగిందవి ఏముందీ, ఈసారి జాగ్రత్తగా చేసు కుందాం!'' అన్నాడు బుల్లెబ్బాయి.

ఐదు ఎకరాల పొలం మగతాకి తీసుకున్నారు. ఎక్కువ వడ్డీపెట్టి అప్పు తీసుకొచ్చి కౌలు డబ్బు ముందే కట్టారు.




చివరకి పంట ఇంటికి వచ్చింది.

అమ్మేరు.

నిద్రాహారాలు మానీ ... రెక్కలు ముక్కలు చేసుకొనీ ... చెమటలు చిందించీ ... ఘోరమూ, భయంకరమూ, తీవ్రమైన విషపూరితమైన మందుని స్ప్రే చేస్తూ శరీరమంతా హూనం, విషపూరితమై ... ఎంతోకొంత పంట పండించీ ...

వెనక్కి తిరిగి చూస్తే,,,,

ఆ పంట మీద ఆ సాల్లో లక్షరూపాయల బాకీ నిలబడిపోయింది.

ఎందుకిలా అయింది?

పెట్టుబడి భారీగా పెరిగిపోయింది. పంట తగ్గింది. ఆదాయం అడుగంటిపోయింది.

గుండెలు బాదుకున్నారు దంపతుల ఇద్దరూ.

చూస్తూచూస్తూ ఒక రూపాయి వృథా చేయరు. ఒక రూపాయి పెట్టి ఏమన్నా కొనుక్కుతినాలన్నా, పదిసార్లు ఆలోచించి ఆగిపోతాడు బుల్లెబ్బాయి. చేతిలోంచి పోయిన రూపాయి తిరిగి రాదని.

అలాంటిది లక్షరూపాయలు అంటే రాగమ్మ దిగులు పడిపోయింది.

''ఇయ్యేడు వాతావరణం అనుకూలించలా! మనకి ఈ పైరే ఆదారం. ఈసారి పంట సక్రమంగా రాకపోతే మన చావు కుక్కలు కూడా పడవు. నిలువునా అన్యాయం అయిపోతాం'' అన్నాడు బుల్లెబ్బాయి.

పంట మీదే దృష్టి పెట్టారు. వెనుక తాహతుకి మించిన అప్పులు తరుముతున్నాయి.

పైరు విషయంలో ఏమరుపాటుగా వుంటే తేడా పడతామని దృష్టీ, శక్తీ, శ్రమా అన్నిటినీ పంట మీదే కేంద్రీకరించారు.

పైరు ఏపుగా పెరుగుతూ, ఆశలు చిగురిస్తున్న తరుణంలో వాన మొండికేసింది.

వానలేదు కానీ, పెరిగిన మొక్కకి మందు వేయక తప్పడంలేదు. ఖర్చు తగ్గలేదు.

ఎక్కువ వడ్డీకి అప్పు తీసుకొచ్చి పొలం తీసుకోవడం, పాతబాకీ లక్ష రూపాయలు నిలిచి పోవడంతో రాగమ్మ దిగులు బడిపోయింది.

'కానియ్యవే .... దిగులుపడి ఏం చేస్తామే; ఎట్ట జరగాల్సి వుంటే అట్ట జరుగుద్ది. అప్పులోళ్లకి ఇయ్యాల్సి వుంటే ఆస్తి అమ్మిపారేసి ఇద్దాం. ఇప్పుడు ఇయ్యకపోతే వాళ్లేం తలతీసి మొలేస్తారా? ఇంత లోకంలో మనం బతకలేమంటే? లేనోళ్లు బతక

## జెంటిల్‌డాగ్

''అయ్యా, నేను మీ హోటల్‌కి నా కుక్కతోపాటు వచ్చి బసచేయవచ్చా'' అని ఫోన్‌లో ఒక హోటల్ మేనేజర్‌ని అర్థించాడో పెద్దమనిషి.
''మహాప్రభూ మేము పదేళ్లనుంచి హోటల్ నడుపుతున్నాం. ఇన్నేళ్లలో ఏ ఒక్క కుక్క కూడా స్పూన్‌లు, దుప్పట్లు దొంగిలించలేదు. తాగి గొడవ చేయలేదు. బిల్లు ఎగ్గొట్టలేదు. కుక్కపట్ల మాకున్న గౌరవం దృష్ట్యా కుక్కని మేము ఆహ్వానిస్తున్నాం. కుక్కతోపాటు మీరూ వస్తే కూడా మాకేం అభ్యంతరం లేదు'' చెప్పాడు మేనేజర్.



డంలా! ఇద్దరు కొడుకులు వున్నారు, ఒంట్లో సత్తవుంది. దిగులుపడబాకు!'' అని బుల్లెబ్బాయి రకరకాలుగా ధైర్యం చెబుతూనే వున్నాడు. మరో వైపు పైరుతో పోరాడుతూనే వున్నాడు.

అప్పులు తలచుకుంటూ భయంతోనూ, ఆందోళనతోనూ, అలజడితోనూ కృశించిపోయింది రాగమ్మ.

''ఈ మీద చాకిరీ చేస్తున్నా అప్పుల పాలు కావడం ఏందీ, మనం ఏం దుబారాలు చేయలేదు. ఇన్ని అప్పులు ఎట్ల తీరుస్తాం? ఎంత పంట పండినా తీర్చలేం. రేపు అప్పుల వాళ్లకి ఏం చెప్పుకోవాలి? మన పొలం ఎంత పొలం? ఏం పొలం, తొండలు గుడ్లు పెట్టేది! అది అమ్మాలన్నా బిడ్డలు వూరు కుంటారా? ఇవే ఆలోచనలు ఆమెకి.

బీ.పీ పెరిగింది. మంచం మీద పడుకున్న మనిషి ఒకరోజు తెల్లవారి లేవలేక పోయింది.

ఒక కాలూ, చెయ్యీ చచ్చుపడిపోయాయి. మాట రాలేదు.

దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకుపోయారు.

డబ్బులు ఖర్చయ్యాయి. వారం రోజులకి హఠాత్తుగా ఆమె ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి.

పొలంలో ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా బుల్లెబ్బాయి తొణకలేదు, బెణకలేదు కానీ, భార్యమరణం బాగా కుంగదీసింది.

ఒంటరివాడయ్యాడు.

చివరికి ఆ ఏడు మరో 50 వేలు బాకీ పాల య్యాడు. అంతకుముందు ఏడు లక్ష!

రెడు సంవత్సరాల కాలంలోనే బుల్లెబ్బాయి జాతకం తారుమారైపోయింది.

అప్పుల వాళ్లు చుట్టుముట్టారు. ఈగల్లా ముసురుకున్నారు. ఉన్న ఆస్తి తక్కువ. రెండు ఎకరాలు పొలం వుంటే అంత మంచిదేం కాదు. అప్పుల వాళ్లు తీర్చమని అడిగారు.

''మీ బాకీ పైసా ఎగెయ్యను. ఒక అబ్బా అమ్మకి పుట్టినోణ్ణి! బతికినంత కాలం పలానా నా కొడుకు ఎగేశాఢు అని మీ చేత తిట్టిచ్చుకోను. మీ బాకీకి నేను పుట్టలా! నాకు వున్న ఇల్లూ పొలమూ రెండూ కట్టుకోండి బాకీలకి ! మీకు ఇవి పని లేకపోతే వేరేవాళ్లకి అయినా అమ్మి మీ బాకీ తీరుస్తా. మీరు రవ్వంత కూడా అనుమానం పెట్టుకోవాకండి!'' అన్నాడు బుల్లెబ్బాయి.

ఇల్లూ పొలం బేరం పెట్టాడు.

''ఇల్లు అమ్మి మమ్మల్ని ఎక్కడ వుండమంటా? పొలం అమ్ముకో? ఇల్లు అమ్మడానికి మాత్రం వప్పుకోం'' అని కొడుకులు ఎదురు తిరిగారు.

''ఇల్లు అమ్మను కానీ, బాకీలు తీర్చండి''

బాకీలు మేమెందుకు తీరుస్తాం, మాకేం పని? మేం చేశామా ఏంది? ఒకవేళ డబ్బ్యా, చోటూ నీదయినా మేం కష్టపడి కట్టుకున్న ఇల్లు ఇది!''

''అబ్బ ఆస్తులు పంచుకోవడమే కాదురా, అబ్బ చేసిన అప్పులు కూడా కొడుకులు తీర్చాల. ఇల్లు అమ్మకపోతే బాకీలు తీరవు. బాకీల వాళ్లకి ఎగెయ్యడం నిమిసం పట్టదు. తరువాత ఎవ్వారం ఏందీ? బాకీలు ఎగ్గొట్టి ఊళ్లో తలెత్తుకుని తిరుగు తామా? జనం ఊస్తారు. అప్పులోళ్లు తరతరరాల వాళ్లకనీ మునుం పెట్టి తిడతారు. వాళ్ల దగ్గర డబ్బు తీసుకుని వాళ్లకి ఎగెయ్యడం ధర్మమా అసలు? ఏది ఏమైనా బాకీలు తీర్చాల్సిందే! ఒకరితో మాట పడకూడదు. ఇల్లు అమ్మాలని నాకే కోరిక లేదు. మరి ఇంకోదారి లేదు'' అన్నాడు బుల్లెబ్బాయి.

ఇల్లూ, పొలమూ రెండూ అమ్మేశాడు. వడ్డీలు చాలా ఎక్కువైన వాళ్లు కొంత వడ్డీలు తగ్గించారు. చివరకి బుల్లెబ్బాయికి చిల్లికాణీ కూడా మిగల్లేదు. సరిపోయాయి బాకీలూ, ఆస్తులూ!

''నికార్సయిన మడిసి అంటే బుల్లెబ్బాయిరా! ఒకరితో మాట అనిపించుకోకుండా ఆస్తిమొత్తం అమ్మి బాకీలవాళ్లకి కట్టాడు. నీతి కలిగినోడురా'' అని వూళ్లో జనం బుల్లెబ్బాయిని మెచ్చుకున్నారు.

ఇల్లు కట్టుబడి పనులు పెద్దగా దొరక్కపోవ డంతో ఆయన కొడుకులు ఇద్దరూ పనులకోసం హైదరాబాదు ప్రయాణం కట్టారు.

బుల్లెబ్బాయి ఆరోగ్యం దెబ్బ తిన్నది. పది సంవత్సరాలపాటు పురుగుమందులు వేసిన ఫలితం అది! ఆ మందులు వాడేటప్పుడు శరీరం మీద పడుతూనే వుంటుంది. రక్తంలో కలుస్తూనే వుంటుంది. బుల్లెబ్బాయి మీద దీర్ఘకాల ప్రభావం చూపెట్టింది.

శరీరం విషపూరితమైపోయింది. నరాలు పటుత్వం కోల్పోయాయి. వణుకుడు రోగం. చిన్న వస్తువుని కూడా గట్టిగా పట్టుకోలేకపోతున్నాడు. కొంతదూరం కూడా నడవలేకపోతున్నాడు.

గతంలో ఎంత గట్టిగా పనిచేసేవాడో ఇవ్వాళ అంత బలహీనమై పోయాడు.

''మీతోపాటు మీ అయ్యని కూడా తీసకపోండ్రా! ఇక్కడ ఇల్లూ వాకిలీ లేకపాయా! ఎక్కడ వుంటాడు. ఎట్ల బతుకుతాడు? ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుండే?!'' అన్నారు వూళ్లో వాళ్లు బుల్లెబ్బాయి కొడుకులతో.

''అక్కడ మాకు ఇళ్లూ, వాకిళ్లూ వున్నయ్యేంది? పొట్ట చేతబట్టుకొని పోతన్నాం! అక్కడ మా తాత ఎవుడూ లేడు. మా వెంట ఎందుకూ ముసిలోడు? ఆయనేం మాకు చదరాల పొలమూ, మూటల డబ్బూ సంపాచ్చి ఇయ్యాలా, ఇయ్యాలి తీసకపొమ్మని అడగటానికి! మా తాత ఇచ్చిన రెండెకరాలూ కూడా అమ్మి మా నోటికాడ మట్టి కొట్టాడు! ఎవుడికి ఎవుడూ? ఆయన్ని తీసకపోయి మేం ఎక్కడ సాకేమి? ఎవురు చూస్తారు? అంతగా అ... అప్పుడు రెండొందలూ, అప్పుడు రొండొందలూ పంపిస్తాంలే!'' అన్నారు కొడుకులు.

''పాపం ఆడది లేకపోతేనే ఈ తిప్పలు! మీ అమ్మ బతికి వుంటే ఎట్లో జరిగేది! మా తల్లి ఈ పాపాలు చూడలేకే పోయింది. మొగోడి పనీ అంతే! వయసుడిగిన తరువాత ఆడది లేకపోతే అగచాట్లు బతుకే!'' అన్నారు ఊళ్లో వాళ్లు సానుభూతిగా.

బుల్లెబ్బాయి మాత్రం కొడుకులతో పెదవి విప్పి వస్తానని కానీ, ఆదుకొమ్మని కానీ అడగలేదు. వాళ్లకి తనేం సంపాయిచ్చి ఇవ్వనప్పుడు వాళ్లని ఎందుకు అడగాలి అనుకున్నాడు. బెట్టుగానే వున్నాడు.

తండ్రిని వదిలి వాళ్లు భార్యాపిల్లలతో పాటు రాజధాని నగరం చేరుకున్నారు.

ఊళ్లో వాళ్ల పంచలో, వీళ్ల పంచలో వాళ్ల గడపలో, వీళ్ల గడపలో రెండు నెలలు గడిపాడు బుల్లెబ్బాయి. బయటివాళ్లు ఎవరైనా ఎంతకాలం చూస్తారు? క్రమంగా వాళ్లనించి నిరాదరణ, చిన్నచూపు ఎదురు కానున్నాయని గమనించాడు. ఎట్లోకట్ల బతుకుదామని ఒంగోలు చేరుకున్నాడు.

హోటళ్లలోనూ, కూలిపనులూ చేయడానికి ప్రయత్నించాడు. చాలాహోట్లకి తిరిగాడు. వణుకుడు రోగం కావడంతో ఎవరూ పని ఇవ్వడానికి సిద్ధపడలేదు.

చివరకి బుల్లెబ్బాయి ...

శ్రమ చేయడం తప్ప ఒకరి శ్రమని ఏనాడూ ఆశించని...

నిజాయితీగా, నిష్కళంకంగా, నిక్కచ్చిగా బతికిన ...

ఒకప్పుడు ఉత్తమ రైతుగా, ప్రశంసలూ, సన్మానం పొందిన ....

ఆ రైతు... ఆ కర్షకుడు... ఆ అన్నదాత ...

ఆత్మాభిమానం చంపుకుని ఒంగోలు పురవీధుల్లో అడుక్కుతినడం మొదలు పెట్టాడు.

కొంతమంది రైతుల్లా ఆత్మహత్యలకి పాల్పడ లేదు.

బతికాడు. బలవన్మరణం పాలుకాలేదు. జీవితం కొనసాగించాడు.

చివరకి ఆ అన్నమూ దొరక్క గుప్పెడు మెతుకు లకి నోచుకోలేక ఆ రైతు జీవితం అంతమైపోయింది.